# వీర చతుష్టయం

రాళ్ళబండి రామకోటీశ్వరరాజు

ఘూర్జర దేశపురాజు మహావీరునికి నలుగురు కుమారులు. ఒక్కొక్క కుమారుడు జన్మించేటప్పటికి ఒక్కొక్క పాతికభాగం రాజ్యం శత్రువుల హస్తగతమైంది. నాల్గవ వాడు పుట్టేటప్పటికి సొంతం రాజ్యం పూజ్యమైంది. పిల్లలను భార్యను తీసుకొని రాజు బదరికాశ్రమం చేరి, కందమూలాలు తిని బ్రతుకుతూ ఉన్నాడు.

నలుగురు కుమారులు పెరిగి పెద్దవారై విద్యలన్నీ నేర్చి, ఆరితేరిన వీర యోధులైనారు. వీరి సాహస పరాక్రమములు చూచి, అందరూ వారిని "వీర చతుష్టయం" అని పిల్చేవారు. వీరి పేర్లు వరుసగా విజయ సింహుడు, జయపాలుడు, అజేయుడు, విక్రముడు. ఒకనాడు వీరు ధనం సంపాదించటం కోసం తల్లిదండ్రులవద్ద శలవు తీసుకొని, దేశాటనానికి బయలుదేరారు.

ఉజ్జయినీ నగరాన్ని ఆరోజుల్లో ఆదిత్యుడనే రాజు పరిపాలిస్తుండే వాడు. ఆయనకు నలుగురు కుమార్తెలు. వీర చతుష్టయం ఆదిత్యుని సందర్శించి, "మేము వీర చతుష్టయం అని పిలువబడే ఘూర్జర దేశీయులం. ఉద్యోగం నిమిత్తం వచ్చాం. ప్రపంచంలో ఎవ్వరూ చేయలేని పని చేస్తాం." అని చెప్పారు.

"మీకు జీతమెంత కావాలి?" అని ప్రశ్నించాడు ఆదిత్యుడు.

"ఒక్కొక్కనికి నెలకు నూరు సవర్నుల బంగారం" అని చెప్పాడు విక్రముడు. ఆదిత్యుడు ఈ నలుగురికీ తన ఆస్థానంలో ఉద్యోగం ఇచ్చాడు. ప్రపంచంలో ఎవరూ చేయలేని పని కదా వీళ్లు చేసేది! అందుచేత తినటం, నిద్రపోవటం తప్ప వారికి వేరే పని లేకపోయింది.

"అమ్మో! నెలకు నూరు సవర్నుల ఉద్యోగులు వచ్చారు. వాళ్లు ప్రపంచంలో ఎవ్వరూ చేయలేని పని చేస్తారట" అని భయపడి ఉజ్జయినీ ప్రజ అంతా, ఏవిధమైన దుర్మార్గ ప్రవృత్తులు లేకుండా హాయిగా ఉంటున్నారు.

ఇలా కొంత కాలం జరిగిపోయింది. ఒకనాటి సాయంత్రం రాజుగారి చిన్న కుమార్తె సుగుణ, ఒక దుష్ట నక్షత్రాన మరణించింది. ఆ నక్షత్రాన చనిపోయిన వారిని ఇంటిలో ఉంచరాదు. ఉజ్జయినికి మూడు మైళ్లలో ఉన్న భేతాళం అనే ప్రదేశంలో తెల్లవార్లు ఉంచి ఆ మరునాడు అంత్యక్రియలు చేయాలి. ఇదీ ఉజ్జయినీవాసుల ఆచారం.

అక్కడికు పట్టపగలు వెళ్లడానికే ఎంత యోధుడికైనా గుండె చాలదు. అటువంటిది — రాజకుమార్తె శవాన్ని పెట్టుకొని తెల్లవార్లు ఎవరు కాపలా కాస్తారు? నగరంలో ఎవ్వరూ అందుకు ఒప్పుకోలేదు. ఈ పని వీర చతుష్టయానికి తప్పలేదు.

భేతాళంవద్దకు తీసుకువెళ్ళి శవాన్ని మధ్య ఉంచి, నలుగురూ నాల్గు వైపుల కూర్చొని, కాపలా కాస్తున్నారు. ఇంతలో పెద్దవాడైన విజయసింహునికి ఆలోచన తట్టింది. వెంటనే తమ్ముళ్లతో యిలా అన్నాడు.

"మనం నలుగురం యిలా మేలుంటే మనకందరకూ ఒకేసారి నిద్ర రావచ్చు. అప్పుడే దెయ్యమో, భూతమో, ఈ శవాన్ని కాస్తా కబళిస్తుంది. కాబట్టి మనం నలుగురం, నాల్గు జాములు కాపలా కాద్దాం. ఏమంటారు?" మిగతా ముగ్గురూ సరే నన్నారు. "అలాగైతే మీరు నిద్రపోండి. నేను మొదటిజాము కాపలా కాస్తాను అన్నాడు విజయసింహుడు. మిగతా ముగ్గురు నిద్రపోయినారు.

విజయసింహుడు ధైర్యంగా కాపలా కాస్తున్నాడు. ఇంతలో— "ఏమండోయ్" అని స్త్రీ కంఠం వినిపించింది.

విజయ సింహుడు తన వీర ఖడ్గాన్ని ఝళిపించి "ఎవరు?" అని గర్జించాడు. వెంటనే ఓ స్త్రీ దగ్గరకు వచ్చి — "నేను బ్రహ్మరాక్షసి

# ★ వీరచతుష్టయం ★

వనుకున్నారా? కత్తి చేత బుచ్చుకున్నారు" అని నవ్వింది. "నీ వెవరైతే నాకేం? ఇక్కడికెందుకు వచ్చావ్; చెప్పు?" అన్నాడు విజయసింహుడు.

"మీరు పొరపాటున నిద్రపోతే శవాన్ని ఏ దెయ్యమో ఎత్తుకు-పోతుంది. అందుచేత మీరు నిద్రరాకుండా ఉండటానికి మనము ఏజూదమైనా సరదాగా ఆడుకుందాం అని వచ్చాను." అన్నదా స్త్రీ. విజయసింహుడు జూదమంటే ధర్మరాజు కన్నా, పదిరెట్లు వ్యసనం గలవాడు. కాబట్టి ఉపక్రమించాడు ఆటకు.

"మరి పందెమేమిటి?" అన్నదా స్త్రీ.

"నీవే చెప్పు!"

"నేనుఓడిపోతే-పదివేలరూపాయలుఖరీదుచేసే, ఈ పచ్చలపతకం మీకిస్తాను; మీరు ఓడిపోతే నాకేమీ వద్దు. మీరు నిద్రపోండి. అంతేచాలు; నేనుకావలాకాస్తాను" అస్త్రీపట్ల అనుమానం కలిగినా. జూదమంటే ఉన్న వ్యసనంకొద్దీ, ఆట మొదలుపెట్టాడు విజయసింహుడు.

ఆటలో విజయసింహుడే గెల్చాడు. అప్పుడా స్త్రీ పచ్చలపతకంయిచ్చి, "ఇది నాకు కావాలి. దీని ఖరీదు తెచ్చియిస్తా. నాకు నా పతకం మళ్లీ యిచ్చేద్దురుగాని" అంటూ పరుగున వెళ్ళిపోయింది. ఇంతలో మొదటిజాము పూర్తి అయింది. రెండవవాణ్ణి లేపి. 'జాగ్రత్త!' అని చెప్పి విజయసింహుడు నిద్రపోయినాడు.

జయపాలుడు జాగ్రత్తగా కావలా కాస్తున్నాడు. ఇంతలో ఇందాకటి స్త్రీ వచ్చి "ఇదిగో తీసికోండి తమ్ముడూ! నా పతకం నాకిచ్చేయండి" అని పదిలక్షలు ఇచ్చేసింది. అప్పుడు జయపాలుడు మనస్సులో "మా అన్నయ్య ఝాములో ఏదో తమాషా జరిగిఉంటుంది." అనుకొని, "ఆఁ...డబ్బు ఇలా యిచ్చివెళ్లు-ఆ రూపాయలు మంచివో చెడ్డవో రేపు చూద్దాం" అని, దగ్గరకువెళ్ళి-లాక్కున్నాడు. ఆమె చేసేదిలేక పలాయనమంత్రం పఠించింది. ఇంతలో జయపాలుని ఝాము కూడా పూర్తిఅయింది. మూడవవాడు అజేయుణ్ణిలేపి 'జాగ్రత్త' అని చెప్పి నిద్రపోయినాడు.

అజేయుడు దీక్షతో కావలా కాస్తున్నాడు. ఇంతలో ఒక బ్రహ్మరాక్షసివచ్చింది. ఆ రాక్షసి ఎవరో కాదు! ఇంతకు మునుపువచ్చిన స్త్రీయే - పచ్చలపతకం, పదిలక్షల రూపాయలు,పోయాయని కోపంతో వచ్చింది. అది మూడవఝాము. బ్రహ్మరాక్షసులకు అప్పుడు బలమెక్కువ. అజేయుడు భయపడకుండా కత్తితో దానిచేయి నరికాడు. ఆ బ్రహ్మరాక్షసి కుయ్యో—మొర్రో- అని మొత్తుకుంటూ పారిపోయింది. ఇంతలో మూడవ ఝాము పూర్తి అయింది. అజేయుడు విక్రముని లేపి తాను నిద్రపోయినాడు.

విక్రమునికి ఏదో ఆలోచన కలిగింది. అమాంతం ఆ శవాన్ని ఎత్తుకొని నగరంవైపు నడచివెళ్లాడు. మధ్యదారిలో, కాళికాలయము ఉంది. ఆలయంలోపల మానవ కంఠాలు వినిపించినాయి. పొంచి విన్నాడు. "అమ్మా! కాళీ! యియ్యాల నూరు నవద్సుల ఉద్యోగులు భేతాళంలోఉన్నారు. నగరులో మేం మోసినంత బంగా


విగనిగలాడు దీర్ఘ కుంతలాలు పెరుగుటకు

కేశవర్ధని

వాడండి.



తలలో దురదను, కురుపులను మాన్పండి. వెంట్రుకలు రాలుట ఆపండి. కేశాలను అకాలంలో నెరియనివ్వకండి.




నెరియుటం అలక్ష్యం కానివ్వండి. నిగనిగలాడు పొడుగైన కుంతలాలు పొందండి.

కేశవర్ధని వాడి, మీ కేశసౌందర్యశోభ ప్రదర్శించండి.

షాంపూ వాడి, కేశశుభ్రత, సువాసన పొందండి.

కేశవర్ధని రు. 14; షాంపూ రు. 14. పోస్టేజి అదనం. అన్నిచోట్లా లభించును.

కేశవర్ధని ప్రాడక్ట్సు, కోయంబత్తూరు.

No 6. నేషనల్ సేల్సు & సర్వీసెస్ (సదరన్) లిమిటెడ్. బకింగ్‌హాంపేట, బెజవాడ.

"ఏరా సీనూ? నీకంటె చిన్నవాళ్లతో స్నేహంచెయ్యి పెద్దవాళ్లతో వద్దని మొన్ననే గదా చెప్పాను? అప్పుడే గోవిందుగాడితో తిరుగుతున్నావే?"

"అదికాదమ్మా? గోవిందూ వాళ్లమ్మగారు నీకంటె రెండు రోజులముందే వాడితో 'నీకంటె పెద్దవారితో స్నేహం చేయకు' అని చెప్పారుట!. అందుకని గోవిందు అటు మొన్ననే నాతో స్నేహం చేయటం మొదలుపెట్టాడు మరి."

కమలా రామమోహనరావు,
కాకినాడ.

రం, డబ్బు దొరికితే రాజుగారి పెద్ద కుమార్తెను కోడికూసే వేలకి బలిత్తాం"అని వినిపించింది. వారు వెళ్లిందాకా దాక్కొని, తరువాత ఆలయంలోకి వెళ్లి దేవీవిగ్రహం చాటున కూర్చున్నాడు విక్రముడు.

దొంగలు, మోసినంత బంగారం, డబ్బూ తస్కరించి, రాజుగారి పెద్దకుమార్తెను నిద్రపోతున్న దానిని మంచంతోసహా తీసుకువచ్చారు. కాని, వాళ్లు గుగ్గిలం మరిచిపోయినారు. "నువ్వు పోరా!" అంటే "నువ్వుపోరా" అనుకొని, గుగ్గిలంకోసం అంతా బయలుదేరారు.

ఇంతలో రాజకుమార్తె మేలుకొని, పెద్దగా ఏడ్వసాగింది. అప్పుడు విక్రముడు, దేవీ విగ్రహం చాటునుంచి వెలుపలకు వచ్చి, ఆ అమ్మాయి భయంతీర్చి "నీవు నిద్ర పోయినట్లు నటించు" అని చెప్పి, కాళీవిగ్రహం చాటుకు మళ్లీ వెళ్లాడు.

దొంగలు గుగ్గిలంతెచ్చి ధూమం వేసి, సాష్టాంగనమస్కారం చేసే సమయంలో విక్రముడువచ్చి అందరి తలలూ నరికివేశాడు. అప్పుడు విక్రమునికి దేవి ప్రత్యక్షమై, చనిపోయిన రాకుమార్తెను బ్రతికించి, అనేకవరాలు ఇచ్చి అంతర్ధానమైంది.

అప్పుడు విక్రముడు ఈ యిరువురు రాకుమార్తెలను ఆలయంలోనే ఉంచి నిశ్చింతగా వెళ్ళి భేతాళంలో నిద్రపోయినాడు. భళ్లున తెల్లవారింది. ఆదిత్యుడు సపరివారంగా కర్మకాండ జరిపించటానికి వచ్చాడు. నల్గురు భేతాళంలో నాల్గుప్రక్కల పడుకొని, నిద్రపోతున్నారు. శవంమాత్రం లేదు. రాజు మండిపడి వాళ్ళను అదలించి లేపి, "ఇదేనా ప్రపంచంలో ఎవ్వరూ చేయలేని పని చెయ్యటం - మిమ్మి ఉరితీయిస్తా చూడండి!" అన్నాడు.

అప్పుడు విక్రముడు, "ఆర్యా! చనిపోయిన శవంకోసం మీరింత ఆవేశపడుతున్నారు గాని, బ్రతికిన పెద్దకుమార్తె విషయం తెలుసుకోండి"అన్నాడు. వెంటనే రాజు భటులను పంపించి తెలిసికొనగా, పెద్దకుమార్తె లేదు. అప్పుడు విక్రముడు జరిగిన ఉదంతంచెప్పి కాళీకాలయమువద్దకు తీసికొని వెళ్ళి, ఇరువురు రాకుమార్తెలను చూపేసరికి అందరు ఆశ్చర్యపోయినారు.

ఆదిత్యసేనుడు, వీరచతుష్టయానికి తన నల్గురు కుమార్తెలను ఇచ్చి వైభవోపేతంగా వివాహంచేసి, తన రాజ్యాన్ని పంచియిచ్చాడు. వీరచతుష్టయం తమ తల్లిదండ్రులను తీసుకువచ్చి హాయిగా రామరాజ్యంలా తమ రాజ్యాన్ని ఏలుకున్నారు. ★


శ్రీ వత్స వారి
స్కిన్ డెక్స్
దురదలకు, పుండ్లకు, చర్మవ్యాధులకు
దివ్యాంజనము.



